# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

ఆదివారం 1 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 1, 2023

NIZAMABAD

పేజీలు PAGES : 12




## బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ పార్టీలో చేరిన మాదిగ, ముదిరాజ్, గిరిజనులు

-వివరాలు 3 లో..



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

## కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటేస్తే కాటేస్తారు

- వాళ్లు ఐదేండ్లకోసారి వచ్చే సంక్రాంతి గంగిరెద్దులు
- కేసీఆర్ సబ్బండ వర్గాల దేవుడు
- మూడోసారి దీవించండి.. జీతగాడిలా పనిచేస్తా
- తెలంగాణ వస్తే ఏమొస్తదన్న సన్నాసులకు జరిగిన అభివృద్ధే సమాధానం
- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి
- నమస్తే నవనాథపురంలో రాంచంద్రాపల్లి ప్రగతి నివేదిక ఆవిష్కరణ

-వివరాలు 8 లో..



**సమైక్య పాలనలో** ఆర్మూర్ పట్టణంలో ఏ కాలనీ చూసినా... ఏవీధిలోకి వెళ్లినా గుంతల రోడ్లు...వెలగని వీధి దీపాలు.. ప్రధాన రోడ్లు సైతం అంధకారం.. అభివృద్ధికి ఆమడదూరంలో ఉండేది. 2007 సంవత్సరానికి ముందు మేజర్ గ్రామ పంచాయతీ నుంచి 23వార్డులతో గ్రేడ్-3 మున్సిపాలిటీగా ఏర్పడింది. అరకొర నిధులతో 2014వరకు ఆర్మూర్ పట్టణంలో జరిగిన అభివృద్ధి అంతంతమాత్రమే. 2014లో స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కృషితో ఆర్మూర్ అభివృద్ధికి బాటలు పడ్డాయి.

– ఆర్మూర్, సెప్టెంబర్ 30

## ప్రగతి పథం..
# నవనాథపురం

ఆర్మూర్ ప్రధాన రహదారిలో విరజిమ్ముతున్న వెలుగులు

- కోట్ల రూపాయలతో పట్టణాభివృద్ధి
- తొమ్మిదేండ్ల పాలనలో మారిన రూపురేఖలు
- అభివృద్ధికి బాటలు వేసిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి
- ఆధునీకరణ పనులతో సర్వాంగ సుందరంగా పట్టణం

-వివరాలు 4,5లో..

## మాయమాటలకు మోసపోవద్దు



రాణంపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

**బాన్సువాడ** నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినట్లు సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేశామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల పాలనలో అన్యాయానికి గురైన తెలంగాణ.. తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే అక్కడ కేసీఆర్ ఉండాల.. ఇక్కడ (బాన్సువాడ) పోచారం ఉండాలని అన్నారు. శనివారం బాన్సువాడ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన 7.82 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు.

– కోటగిరి/రుద్రూర్/బాన్సువాడ రూరల్, సెప్టెంబర్ 2

- కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలకే దిక్కులేదు
- తెలంగాణలో మళ్లీ ఆరు గ్యారంటీలా?
- కొత్త ఎమ్మెల్యే వస్తే అభివృద్ధి శూన్యం
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

-వివరాలు 8 లో..



అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ గుప్తాకు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

## అభివృద్ధికే ప్రజల బ్రహ్మారథం

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా
- నగరంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులు ప్రారంభం

-వివరాలు 8 లో..